గొంతు నొప్పి?

త్వరగా విముక్తి పొందడానికి వాక్స్



పోలీస్ కన్ పెపరీ లి., మద్రాసు-1

హార్మోన్ సెంట్సు
5 రోజులపరిపక్వముండు
తిరిగివుట్టదీరకును.
దేవరపల్లి సత్యనారాయణరావు & కంపెనీలో

మా కాంతాదారులందరికీ సంక్రాంతికి సుఖ సంతోషములు కలుగుగాక యని కోరుతున్నాము.

★

అన్ని రకములైన ఆటోమోబైల్ విడి భాగాలు, ఇంజిన్లు కార్లకు పరికరాలు మా వద్ద దొరకును.

జనరల్ ఆటోమొబైల్స్,
18, జనరల్‌పాటర్స్ రోడ్డు,
మౌంట్‌రోడ్డు, మద్రాసు—2.
Phone 85737. Grams. 'Carspares.'

మలబార్ మిలిటరీ హోటల్

పొయ్కు ఎదురుగా

సంతోషమైన సంక్రాంతికి తమ మిత్రులకు, కాంతాదారులకు శుభాకాంక్షలు అందజేస్తున్నారు.

ప్రొప్రయిటరు:
పి. ముల్లా మహమ్మద్

సిటీ ఇంప్రూవుమెంట్ ట్రస్టు

1950 మద్రాస్ సిటీ ఇంప్రూవుమెంట్ ట్రస్టు ఆక్టు 47 సెక్షన్ క్రింద

నోటిఫికేషన్

వెస్ట్ సి. ఐ. టి. నగర్ స్కీమ్

ఇందుమూలమున తెలియపరచున దేమనగా, దిగువ షెడ్యూలు దాఖలా హద్దులలోని ఏరియాకు మద్రాసు సిటీ ఇంప్రూవుమెంట్ ట్రస్టీల బోర్డువారు ఒక స్ట్రీట్ స్కీమును తయారు చేసి వున్నారు.

2. దిగువ డాక్యుమెంట్లతో పాటు స్కీమునకు గురించిన అన్ని వివరములు ఉచితంగా ఆఫీసు వేళలలో (ఉ. 11 గం. నుంచి సా. 5 గం. వరకు) మద్రాసు—15, నం. 33, మౌంట్ రోడ్డు సంబంధి బోర్డు ఆఫీసులో చూచుకొన వచ్చును.

(1) స్కీము (డ్రాఫ్ట్), క్లాజులు.

(2) స్కీములో చేరిన (ప్లాన్—1) ఏరియా పటము.

(3) స్కీము కొరకు సేకరించబడు భూమి స్టేటుమెంటు.

3. పై (1) నుంచి (3) అయిటములలో తెలిపిన డాక్యుమెంట్ల కాపీలు ఒక్కొక్కదానికి నగదుగా రు. 4/— చెల్లించి బోర్డు చేర్మన్ నుంచి పొందవచ్చును. స్కీములో ఒక భాగంగా చేరిన నం. 2 ప్లాను కాపీలు కూడా రు. 2/— చెల్లించి చేర్మన్‌నుంచి పొందవచ్చును.

4. స్కీములో ఉద్దేశించిన ప్రతిపాదనకు ఏవైనా ఆక్షేపణలు వున్నయెడల, అవి 15—3—58 లోగా బోర్డు చేర్మన్‌గారిచే తీసుకొనబడును.

షెడ్యూలు:

ఏరియా హద్దులు:

ఉత్తరం: డ్రెయినేజి చానల్.

తూర్పు: M.Z.4/1 M.Z/4/4. M.Z.4/5:

దక్షిణం: మౌంట్‌రోడ్డు, ఎస్. ఎస్. నం 14 అండ్ 15.

పడమర: డ్రెయినేజి చానల్.

మద్రాసు సిటీ ఇంప్రూవుమెంట్ ట్రస్టీల బోర్డు తరఫున నాచే ప్రకటింపబడింది.

CAPT. D. GNANAOLIVU,
Chairman.

సిటీ ఇంప్రూవుమెంట్ ట్రస్టు ఆఫీసు,
మద్రాసు—15, 30—12—57.

బాల్మి స్థాపితం 1920

మేహపుడ, చర్మ, సుఖ వ్యాధులకు గ్యారంటీచికిత్స
కష్టాగుసలహాలుచుచం

రెడ్డి & కో గవాలపురం
తూర్పుగోదావరిజిల్లా
(పశ్చిమ) తణుకు (ఆంధ్రదేశ)

సిటీ ఇంప్రూవుమెంట్ ట్రస్టు

1950 మద్రాస్ సిటీ ఇంప్రూవుమెంట్ ట్రస్టు ఆక్టు, 51 (3) సెక్షన్ క్రింద

నోటీసు

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, దిగువ షెడ్యూలు దాఖలా వివరణలుగల స్కీములు, ట్రస్టీల బోర్డు వారిచే 29—11—57 తేదీ జరిగిన సమావేశములో అంతిమంగా ఆమోదించబడినవి ఆమోదింపబడిన ప్రకారం సదరు స్కీములు 1950 మద్రాసు సిటీ ఇంప్రూవుమెంట్ ట్రస్టు ఆక్టు 51 (1) సెక్షన్ అనుసరించి గవర్నమెంటుకు పంపబడినవి.

షెడ్యూలు:

1. ట్రస్టుపాకం, సెయింట్ మేరీస్ రోడ్డు, జనరల్ ఇంప్రూవుమెంట్ అండ్ స్ట్రీట్ స్కీం.

ఏరియాకు హద్దులు:

ఉత్తరం: ఆర్.ఎస్. నం. 4116, 4124/1, 4124/5, 4125/7, 4125/8 పార్టు, 4125/1. 4125/29, మైలాపూరు.

తూర్పు: ఆర్. ఎస్. నం. 4125/18, 4125/30, 4125/19, 4125/20, 4124/5, 4123 మైలాపూరు.

దక్షిణం: ఆర్. ఎస్. నం. 4118 మైలాపూరు.

పడమర: ఆర్.ఎస్.నం. 4116 మైలాపూరు.

2. సి. ఐ. టి. నగర్ ఎక్స్‌టెన్షన్ ఏరియా జనరల్ ఇంప్రూవుమెంట్ అండ్ స్ట్రీట్ స్కీం.

ఏరియాకు హద్దులు:

ఉత్తరం: M.Z. 22/6, M.Z. 22/10.

తూర్పు: M.Z. 23/1.

దక్షిణం: ఎస్.ఎస్. 12 మౌంట్‌రోడ్డు 4/2 బి. జి. ఎఫ్. అండ్ 4/6 జి. ఎస్

పడమర: M.Z. 22/2 (పార్టు) అండ్ 4/6 జి. ఎస్.

మద్రాసు సిటీ ఇంప్రూవుమెంట్ ట్రస్టీల బోర్డువారి తరఫున ప్రకటింపబడినది.

(Capt.) D GNANAOLIVU,
Chairman

సి. ఐ. టి. ఆఫీసు, 33, మౌంట్ రోడ్డు,
మద్రాసు—15, 28—12—57.

చిన్నకథ

ఆ రాబాటలోగా ఎచ్చి సుశీల కూర్చోగానే రైలు బయలుదేరింది. సామాన్లూ అవీ సర్దుకుని, కిటికీ దగ్గర వేరి బయట ప్రపంచాన్ని చూస్తోంది సుశీల. వేగంతో రైలు ముందుకు పోతోంటే, ప్రకృతి అంతా వెనక్కి పోతున్నట్టు కనిపిస్తోంది. ఆ ప్రకృతితోబాటే సుశీల ఆలోచనలు కూడా వెనక్కి వెనక్కి పోతున్నాయి.

అమ్మయ్య! ఎలాగయితేనేం బి. యిడి పూర్తి అయినట్టే! అబ్బ! దీనికి ఎంత రాద్ధాంతం జరిగింది? చిన్నప్పుడే అమ్మని పోగొట్టుకున్నా, అన్నీ తానే అయి నాన్న ఎంతో యిదిగా పెంచాడు తనని. తన చురుకుదనం తెలివితేటలు చూసి తానే చదువుచెప్పి మెల్లిమెల్లిగా మెట్రిక్యులేషన్ వెగ్గించాడు. అంతా యింటిదగ్గర చదువులే! ఆ తరవాతే వచ్చింది గొడవంతా. తన ముందు చదువునను గురించి నాన్న, పెద్దన్నయ్య వాదించుకున్నది తన కింకా జ్ఞాపకం ఉంది.

"లక్ష్మి"

"ఎందుకు నాన్నా! సుశీలకి పై చదువులు? ఉన్నది ఒక్కగా నొక్క ఆడపిల్ల. దానిని ఒక యింటి దానిని చేస్తే మన బాధ్యత తీరిపోతుంది గా" అన్నాడు పెద్దన్నయ్య.

"ఇంకా చిన్న వయస్సే కదురా! అప్పుడే దానికి పెళ్లేందుకు? ఏదో మీకూమల్లేనే దానికీ ఒక డిగ్రీ యిప్పిస్తాను" అన్నారు నాన్న నవ్వుతూ.

"సరే దానిని కాలేజీకి పంపకుండా నువ్వు చెప్పి నెగ్గిస్తావు. బాగానేవుంది కాని, రేపు దాని చదువుకంటే పై చదువులు చదివిన భర్తను తేవడం కొంచెం కష్టమవుతుందేమో మన తాహతుకి. ఆలోచించావా?" అని సందేహం వెలిబుచ్చాడు పెద్దన్నయ్య. అప్పుడు నాన్న,

"ఫరవాలేదు బాబూ! చిన్నప్పటినుంచి దానిని నా ఆశయాలకి అనుగుణంగా పెంచాను. విద్యా బుద్ధులు చెప్పాను. అలాగే ఒక ఉద్యోగానికి దానిని అర్హురాలని చేసేదాకా ఒక అయ్యచేతిలో పెట్టనే పెట్టను. తెలిసిందా?" అని చాలా గంభీరంగా చెప్పారు.

అంతే. అప్పటినుంచీ పెద్దన్నయ్య కొంచెం విముఖుడిగా ఉంటూ వచ్చాడు. చిన్నన్నయ్య మాత్రం అలా లేకపోవడం తనకి కొంత ధైర్యం వచ్చింది. నాన్నగారి కృషి, తన పట్టుదలవల్ల ఎలాగైతేం తాను బి. ఏ. పూర్తి చేయగలిగింది. ఆ తరువాత యేం చేయాలన్న విషయంలో మళ్లీ వాదోపవాదాలు బయలుదేరాయి. తానే బి. యిడి. చదువుతానంది. పెద్దన్నయ్య మామూలుగానే అయిష్టం చూపించాడు. ఈ సారి చిన్నన్నయ్య కూడా చలస్థంగా ఉన్నాడు. తనకి కొంచెం దిగులుపట్టుకుంది. అయినా నాన్నగారు సాపాపించి తనని బి. యిడి.లో చేర్చడానికే నిశ్చయించుకున్నారు. అంతకుముందు వరకు చదువుకోసం పై ప్రదేశాలకు వెళ్లగావడం అవసరం కలగలేదు. ఈ సారి తప్పనిసరి అయింది. అయినా ధైర్యం చేసి వచ్చింది తాను. ఒడుదుడుకులు లేకుండా అయిపోయింది ఆ చదువుకూడా. ఇకముందు ఏమిటో మరి? నాన్నగారు ఉద్యోగం చేయనిస్తారో, లేదో? తనకి ఉద్యోగం చేయాలన్న పుంది. ఇంట్లో వాతావరణం ఈ సారి ఎలా వుంటుందో? ఏమిటో తన జీవితంలో అడుగడుక్కి సమస్యలే! అయినా వాటిని పరిష్కరించుకొంటూ ముందుకు పోవడంతోకూడా ఒక ఆనందం ఉందనిపిస్తుంది."

ఆలోచనల్లోంచి బయటపడేసరికి సుశీల దిగ వలసిన స్టేషనుకి రానే వచ్చింది. జాగ్రత్తగా దిగి యింటికి బయలుదేరింది.

ఇంట్లో అడుగు పెట్టగానే పెద్దన్నయ్య కొడుకు 'ప్రసాద్' నాలుగేండ్ల వాడు. కాళ్లకు చుట్టేసుకున్నాడు. వాడిని ఎంతసేపటికీ, తండ్రి శివరామయ్యగారు రున్న గదిలోనికి వెళ్లందినుటే. ఆయన భాగవతం చదువుకుంటున్నారు. లోపలికి వచ్చిన కూతురుని చూచి "కులాసాగా ఉన్నావ అమ్మా! నా ప్రాశావు పేపర్లు?" అంటూ ఆప్యాయంగా పలకరించారు. "ఆ, బాగానేరాశాను నాన్నా" అని సమాధానం ముచ్చి, చేతిలోని పేపరు అయినకిచ్చి, లోపలికి వెళ్లింది. ముఖం కడుక్కుని బట్టలు మార్చుకొని వచ్చేటప్పటికి పెద్ద వడిన టిఫిన్ సిద్ధంగా వుంచింది. అది తిని చిన్న వడిన చేత అలమరించుకొని, సెలుతాగడానికి వచ్చిన ఆమె కూతురిని,—ఎనిమిదినెలల దానిని కాసేపు ఎడిపించి తన గదిలోకి పోయింది సుశీల. వదిన లిద్దరూ ఆమె చిలిపిచేష్టలకి నవ్వుకున్నారు.

శివరామయ్యగారు ఒక చిత్రమైన మనిషి కొన్ని ఆశయాలు ఆదర్శాలు పెట్టుకొని వాటికి అనుగుణంగా సంచరించాలని పట్టుదల గలవారు. ఉద్యోగం చేసినంత కాలం రీతిగానే నెట్టుకు వచ్చారు. అందువల్ల వచ్చిన లాభనష్టాలని ఆయన అంతగా లెక్కచేయలేదు. ఇప్పుడు రిటైర్ ప్రశాంతంగా గడుపుతున్న పాత వాసనలు పూర్తిగా పోలేదు. కొడుకు లిద్దరూ ప్రయోజకులయ్యారు. కాని, ఏ కారణంచేతనో వారిని తన ఆశయాలకి అనుగుణంగా దిద్దలేక పోయారు. భార్య పోవడంతో కడపకి కూతురీ తనే పెంచవలసి వచ్చింది. ఆ సమయంలో తన ఆశయానుగుణంగా ఆమెను పెంచి, పరిరక్షించే అవకాశం లభించింది ఆయనకి.

దానికి తగ్గట్టే సుశీలకూడా ఆయన ఆశయాలకి తగిన ఆలంబన అయింది. ప్రత్యేక శిక్షణ పొందిన వ్యక్తిలా ఆమె ప్రవర్తించేది. ప్రస్తుత నాగరికతా లక్షణాలు, ప్రాచీన సంప్రదాయ సిద్ధమైన గుణాలు అనేలో ఒక విచిత్ర సమ్మేళనం పొంది వింతగా రూపొందాయి. శివరామయ్యగారు సుశీలని కూతురిగా కంటె ఒక హితునిలా, సలహాదారుగా పరిగణిస్తూ, ఎచ్చినా ఆమెమాత్రం తన హద్దుల్లోనే ఉండి ఆ గౌరవం కాపాడుతూ ఉండేది.

2

సుశీల వచ్చిన కొన్ని రోజుల తరువాత మామూలు అలవాటు ప్రకారం ఆరు బయట కుర్చీలు వేసుకుని కూర్చున్నారు శివరామయ్యగారు, సుశీలాను ఏదోలోకాభిరామాయణం కొంత అయిన తరువాత శివరామయ్యగారు.

"అయితే, తరువాత ఏంచేద్దామనిపిస్తుంది అమ్మా?" అని అడిగారు.

"అదేమిటి నాన్నగారూ? బి. యిడి. తరువాత ఉద్యోగం చేయాలని కదా? నాకూ అదే చేద్దామని ఉంది. అలా అడిగా రేమిటి?"

"ఏం లేదమ్మా! నాకూ మొదట్లో నీచేత ఉద్యోగం చేయించాలనే ఉంది. కాని, పరిస్థితులన్నీ పర్యాలోచించుకున్నాక ఆ అభిప్రాయం మార్చుకున్నా నమనుకుంటా."

"ఎందుచేత నాన్నా?"

"మన సాంఘిక స్థితిగతులు అందుకు అనుకూలంగా లేదమ్మా! నీ కింకా అర్థం కాదు. ఒక వివాహిత స్వతంత్రంగా జీవిస్తుంటే సవ్యమైనదంతో చూసేటంత ముందుకు రాలేదమ్మా. అందుకు సమాధానం యింకాను. ఎంతసేపూ ఎదురుగా నిలిచి....."

"అదేమిటి నాన్నా! నువ్వు కూడ అలా అంటావు? నా కోసం మీ రింత కష్టపడ్డారు. అందుకు తగ్గట్టు మనుగడితనంలో మిమ్మల్ని సుఖపెట్టాలని నా ఉద్దేశ్యం. అందుకని ఉద్యోగం..."

"వద్దితల్లీ! నన్ను నువ్వు సుఖపెట్టాలనుకున్నావమ్మా! భగవంతుని దయవల్ల అన్నయ్య లిద్దరూ బాగుపడి వచ్చారు కదా! నువ్వు సుఖంగా ఉంటే అదే చాలు. పైగా నువ్వు ఉద్యోగం చేస్తూంటే అన్యాయం, న్యాయం విచక్షణ చేయలేని ఆ సంఘంలో ఎవరైనా నిన్ను ఏదైనా అంటే ఆ మనుషుల ప్రాణి ఎంత బాధపడుతుందో ఎలోచించావా?" అంటూ తలనిమిరారు శివరామయ్యగారు. ఆయన విశ్వాసం సుశీలకి వినిపించింది. ఏదో ఆలోచిస్తూ శూన్యంలోకి చూస్తోంది సుశీల. కొంతకాలంపాటు ఇద్దరి మధ్య నిశ్శబ్దం ఆలుముకొంది. దానిని భంగం చేస్తూ శివరామయ్యగారే అన్నారు ముందు,

"నీకు శేఖర్ జ్ఞాపకం ఉన్నాడా అమ్మా!"

"ఏ శేఖర్ నాన్నగారూ?"

"అతనే నమ్మా! బొంబాయిలో ఉండే మా స్నేహితుని కొడుకు. నువ్వు మెట్రిక్యులేషన్ పరీక్షకు వెళ్లిన యేడే అతనూ బి. ఏ. పరీక్షకు వెళ్లాడు. ఆ తరువాత నువ్వు అంటుకే నువ్వాడ లూడాను."

"అవునవును. అప్పుడే మీ ఆఫీసులో ఏదో ఖాళీ వస్తే కొన్నాళ్లపాటు ఉద్యోగం చేశాడు కదూ?"

"ఆ! ఆ ఉద్యోగపు జీతంతోనే నీకు పుట్టిన రోజు బహుమతి కూడా కొనిచ్చాడు. అతనే నమ్మా....."

"బి. ఏ. వెగ్గాడా? ఏం. యిప్పుడు అతని వస్తానన ఎందుకు?"

"లేదమ్మా. పరీక్షల్లోనే జ్వరం వచ్చిందట. అందుకని గ్రూపు మిగిలిపోయింది. ఆ తరవాత చేదుడు కడదామనుకుంటే పొరాటుగా వాళ్ల నాన్నగారు పోవడం, అన్ని వ్యవహారాలు తానే చూచుకోవలసి రావడం....."

"అయ్యో! పాపం! మరిప్పుడేం చేస్తున్నట్టు?"

"ఏముంది తండ్రి వ్యాపారమే తానూ చేస్తున్నాడు బొంబాయిలోనే. తండ్రి బలికి వుండగానే ఆడపిల్లలకి పెళ్లిళ్లయిపోయారు. బారెడు బందీ యేం లేదు. తల్లీ అతనూ ఉంటున్నారుట."

"ఊహూ!"

"ఇంతకీ చెప్పవచ్చేదేమంటే ఎటువంటి కింకా వివాహం కాలేదుట. వాళ్లమ్మగారు ఎన్ని విధాల చెప్పినా వినిపించుకోవడం లేదుట. అతనికి అవిడకి వినుగెత్తి నాకు రాసింది. నేను మా యిద్దరినీ యెరిగివున్న యింకో స్నేహితుడికి రాశాను ఈ విషయాలన్నీ. ఆ స్నేహితుడు శేఖర్‌ని కలుసుకోగా అతని మాటవల్ల తేలిన అభిప్రాయాన్ని మా స్నేహితుడు నాకు రాశాడు."

"ఏమని?"

"శేఖర్‌కి నిన్ను పెళ్లిచేసుకోవాలని ఉన్నట్టు రాశాడు నా స్నేహితుడు. అందుకనే ఎంతో ఎస్టిమేటిచ్చి పిల్లనిస్తామని ఎచ్చినా వారిందరినీ కాదన్నాడుట. కట్నం తనకు ముఖ్యం కానేకాదంటున్నాడుట మామాను. అందుకని నీ అభిప్రాయం రాస్తే....." అని ఆలోక్తితో ఆగారు శివరామయ్యగారు. మాతురునుంచి యింకేమీ సమాధానం రాకపోతే ఆగావెపు చూశారు. ఆమె ఎక్కడో చూస్తూ ఆలోచిస్తూంది. ఒక్కక్షణం ఆగి శివరామయ్యగారే అన్నారు

"ఇందులో అంతగా ఆలోచించవలసిందేం లేదమ్మా! నీ యిరువురి చదువుల్లో వుండే వ్యత్యాసం గురించే నువ్వు ఆలోచిస్తున్నావను కుంటున్నాను."

అవునన్నట్టు చూచింది సుశీల.

"తక్కువ చదువుకున్నప్పటికి అతనేం అల్పుడు యోగ్యుడు కాడు. వ్యాపారంలో బాగానే సంపాదిస్తున్నాడు. పైగా నువ్వు బి. యిడి. చదివినట్టు అతనికి తెలియకపోలేదు. అయినా, అతను నిన్ను పెళ్లిచేసుకోవడానికి అంగీకరించాడంటే, అతని సహృదయత అర్థమవుతూనే వుంది. అతనిని గురించి నేను ఆలోచించాను చాలా మంచి వాడు. చదువు విషయంతో అలవికే పట్టింపు లేనప్పుడు నీకు మాత్రం ఎందుకు?"

"_____"

"పైగా యింతకుముందు చెప్పినట్టు ఏమీ సమాజం ముందుకు పోలేదు. కట్నాల విషయం చూసేవారే కాని కన్యల చదువు సంధ్యలు చూసేవారు తక్కువ. ఇటువంటి పరిస్థితుల్లో పెద్ద పెద్ద కట్నాలిచ్చి నీకు తగిన వరుణ్ణి తీసుకురాగలనని నాకు నమ్మకం కలగడం లేదు. అన్నివిధాలా యోగ్యుడైన శేఖర్ కట్నం అక్కర లేకుండానే అంగీకరిస్తున్నాడు. అందుకని...." అని ఆగిపోయి మరొక తు రిపై పు చూచారు. శివరామయ్యగారు. ఆయన పాలబడ్డీ ఆమె వింటో లేదో ఆయనకే అనుమానం వేసింది. ఆమె యింకా ఆలోచిస్తూనే ఉందని చూచాడు.

"అమ్మా! సుశీలా! యింత దీర్ఘంగా చెప్పి నిన్ను బలవంతాన ఒప్పించడం నా అభిమతం కాదమ్మా! నువ్వు తెలియనిదానవు కాదు. చదువు ప్రయోజనం ఉద్యోగం చేయడం ఒక్కటే కాదమ్మా! సంసారంలో ఎచ్చే ఒడుదుడుకులనుండి తప్పించుకొనడానికి చదువు ఉపకరిస్తుంది. నా అభిప్రాయం చెప్పాను దీనికి నువ్వు సావకాశంగా ఆలోచించుకొనే సమాధానం చెప్పు. నిర్భయంగా చెప్పవచ్చు. ఆలోచించుకో." అని తల నిమురుతూ లేచి లోపలికి వెళ్లిపోయారు ఆయన.

సుశీల ఆలోచిస్తూ కూర్చుంది. అప్పటికప్పుడే సందె చీకట్లు అలుముకుంటున్నాయి. ఎందరి యిండ్లల్లోను దీపాలు వెలిగిస్తున్నారు. తండ్రి వెళ్లడం కూడా గమనించనే లేదు సుశీల. మిణుకుమిణుకుమనే నక్షత్రాలు, అర్ధచంద్రుడు మాత్రం అప్పుడప్పుడు ఆమె దృష్టిలో పడుతున్నారు. ఆ ఆలోచనలకి ఒక దారే దొన్నూ ఉన్నట్టు కన్పించదు.

తండ్రిగారి మాటలే ఇంకా ఆమె చెవుల్లో ధ్వనిస్తున్నాయి. అవును. ఆయన తమచేత ఏ పని బలవంతంగా చేయించలే దింతవరకు ఇప్పుడు వివాహ విషయంలో కూడా 'నీ ఇష్టమే నమ్మా' అన్నారు. అయినా, ఆయన మాటల్లో ఆయన కోరిక లీలగా కనిపిస్తూ వుంది. తన పెండ్లి విషయమే ఆయన ఆందోళన చెందుతున్న ట్టున్నారు. నిజమే! ఇప్పుడు తనకు తగిన వరుణ్ణి వెతకడం కష్టమే. నాన్నగారు చెప్పినందుకు కాకపోయినా, శేఖర్ అంటే తనకి ఒక ప్రత్యేకాభిమానం లేకపోలేదు. ఇంతవరకు అది నివురు గప్పిన నిప్పులా ఉండిపోయింది. ఈనాటి ప్రస్తావనా మారుతంతో ఆ నివురు పోయింది. శేఖర్ అన్నివిధాలా తనకు తగినవాడే! కాని, చదువు విషయమే ఇబ్బందిగా వుంది. ఎంత సరదుడైనా, విశాల భావాలు కలవాడైనా భార్య తనకంటె ఎక్కువ చదువుకుంటానే అభిప్రాయాన్ని సందేహించలేడేమో! ఆ విభేదమే వస్తే ఇంక చెప్పేది ఏముంది? వెనకటికి తాను చదివిన ఏదో కథలోకి వచ్చే ఇరువురూ పరస్పర నిర్వేషాలతో ఎంతకాలం సంసారం యీడ్చగలరు? అయినా, శేఖర్ అటువంటి వాడు కాదని తన కెందుకో నమ్మకంగా వుంది. ఒకవేళ అటువంటి పరిస్థితే వస్తే, తన చదువుని సార్థకం చేసుకుని తానే పర్యవసానం పోతే సరి! అడక్క అడక్క నాన్న ఇప్పటికీ తన కోరిక వెల్లడించారు. మీనమేషాలు లెక్కపెడుతూ కూర్చోడం కంటె, ముందు ముందు తన జీవితం సుఖమయం అయినా, దుఃఖభూయిష్ఠం అయినా ధైర్యమానుడైన తండ్రి కోరిక తీర్చి ఆయనకి మనశ్శాంతి కల్గించడం కంటె కావలసిందేముంది? ఏమైనా, ఆయన కోరిక మన్నించాల్సిందే!....

"ఇంకా ఇక్కడే ఏం చేస్తున్నా నమ్మా?" అన్న తండ్రి మాటలతో ఆమె ఆలోచనలు తెగిపోయాయి. ఉలిక్కిపడి లేచి నుంచుంది.

"లేండి నాన్నగారూ పూజకి వేళయింది. అని దారి తీయబోయింది"

"వెర్రి తల్లి! పూజ అయిన తరువాత

మిగతా VII వ పేజీలో

బొమ్మల కొలువుకు బొమ్మలు (పశ్చిమ బెంగాల్ పునరావాస కేంద్రంలో తయారీ)

★ అర్ధాంగి ★

గుణములోను, ఉపయోగములోను ఇంకను ప్రధానమైన



ప్రభాత్ (ప్రభాత్ స్టవ్ అండ్ లాంపు) ప్రొడక్ట్సు కం. ప్రైవేట్ లి. వోబుల్ పోంబర్సు. పార్టి బజారు పీడి తొందియు.1.

ది కో-ఆపరేటివ్ ఫైర్ & జనరల్ ఇన్‌స్యూరెన్సు సొసైటి లిమిటెడ్, మద్రాసు-1.

ప్రెసిడెంట్:
శ్రీ టి. ఎం. చిన్నయ్య పిళ్ళై, ఎం.ఏ., బి.ఎల్., అడ్వకేటు మద్రాసు.
డైరెక్టర్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మద్రాసు

మా పాలిసీ హోల్డర్లకు, ప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ సంక్రాంతికి సుఖసౌభాగ్యములు కలుగుగాకయని కోరుతున్నాము

★

క్లెయిములు లేని అగ్నిభీమా పాలిసీ హోల్డర్లకు రు. 1,000/— (ప్రీమియం)కు రు. 50/— బోనసు.
ఇది అపూర్వమైన విశేషము.

శ్రీ పి. షన్ముగం, బి. ఏ.
కార్యదర్శి.

పాత్రుడుగారి

బాలసంజీవిని (Regd.)

పిలలలిపర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్ళా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు

19, దక్షిణమాడ వీధి, మైలాపూరు, మదరాసు-4. ఫోన్ నం. 71354.

బ్రాంచి: సారంగపాణి కోవిల తూర్పు వీధి, కుంభకోణం.

అన్ని మందుల పాపులలోను దొరకును.

కిర్లోస్కర్ ఇనుప నాగళ్లు



ఇవి గట్టివిగాను, సాంకేతిక దృష్ట్యా నిర్దుష్టమైన డిజైనులోను నిర్మింపబడి అనేక సంవత్సరాలు తృప్తిగా పనిచేస్తుండడం వల్ల ఈ దేశంలో విరివిగా అమ్ముడు పోతున్నవి. అనేక రకా మోడల్సులో దొరకును.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.
కిరోస్కర్‌వాడి, డిస్ట్రిక్టు ఎస్ సతారా.
ఆంధ్ర రాజధాని నగరంలో డిపో సేల్సు ఆఫీసు:
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.
రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్
ప్యారీ అండ్ కో లిమిటెడ్.
మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు.

16 వది బారాబటి రాఫిల్ 16 వది

ఒరిస్సా గవర్నమెంటుచే అనుమతింపబడినది.
కటక్‌లో బారాబటి సేడియం నిర్మాణం సహాయార్థం.
ఒరిస్సా ఒలింపిక్ అసోసియేషన్ వారిచే నిర్వహింపబడుతున్నది.
గ్యారంటీ బహుమతులుగా ఇదివరకే రు. 15,50,000/-లు చెల్లింపబడ్డవి.

16 వ రాఫిల్ ఆఫర్లు

కటక్‌లో ముగింపు తేదీ 12-3-1958	3 మొదటి బహుమతులు	ఒక్కొక్కటి రు.	15,000/—
	3 రెండవ బహుమతులు	ఒక్కొక్కటి రు.	7,500/—
	3 మూడవ బహుమతులు	ఒక్కొక్కటి రు.	2,500/—
	3 నాల్గవ బహుమతులు	ఒక్కొక్కటి రు.	1,000/—
	3 ఐదవ బహుమతులు	ఒక్కొక్కటి రు.	500/—

డ్రా తేదీ 13-4-1958

ఇంకను రు. 100/— రు. 50/— రు. 25/— రు. 20/— అని 850 పైచిన ఇతర బహుమతులు.

బహుమతులన్నీ గ్యారంటీ ఇవ్వబడినవి

రు. 1/- ఒక్కొక్క టిక్కెట్టు రు. 1/-

ఇప్పుడే టిక్కెట్ల పుస్తకాలకోసం వ్రాయండి

టిక్కెట్లు ఒక్కొక్క పుస్తకంలో ఒక్కొక్కటి రు. 1/— ఖరీదుగలవి 12 టిక్కెట్లు వుంటాయి. విక్రయదారు ఒక పూర్తి పుస్తకం అమ్మే సరంలో అతడు లతనికీ, అతని హోస్టల్ ఖర్చులక్రింద రు. 2/—లు వుంచుకొని మాకు రు. 10/— మాత్రమే పంపవలెను.

ప్రత్యేక ఆకర్షణ

రు. 9/— సొమ్ము మణిఆర్డరు ద్వారా ముందుగా పంపినవారికి 12 టిక్కెట్ల పూర్తి పుస్తకం సప్లయి చేయబడును.

ఇంతేకాకుండ 1, 2, 3, 4, 5 వ బహుమతుల గెలుపు టిక్కెట్లు అమ్మిన విక్రయదారులకు వరుసగా రు. 1,500/—; రు. 750/—; రు. 250/—; రు. 100/—; రు. 50/—లు బహుమతులు చెల్లింపబడును.

పిందుక్కైనా పంపిణీ కాబట్టి, టిక్కెట్లు కొనదలచిన దూర ప్రదేశములవారు తమ టిక్కెట్లకు ఒక్కొక్క టిక్కెట్టుకు రు. 1/— మణిఆర్డరు ద్వారా కటక్‌లోని మా హెడ్‌ఆఫీసుకు పంపి టిక్కెట్లు తెప్పించుకొనవచ్చును.

మా కొత్త స్కీములక్రింద ఇండియా అంతటను డిస్ట్రిబ్యూటర్లకు మంచి ఆకర్షణీయమైన షరతులు యివ్వబడును.

డిస్ట్రిబ్యూటర్ షిప్ కొరకు హెడ్ ఆఫీసుకు వెంటనే వ్రాయండి.

మేనేజింగ్ కార్యదర్శి, బారాబటి రాఫిల్ ఆఫీసు, కటక్ (ఒరిస్సా).

కర్షకుల మురువు!

—శ్రీ డి. పెంచల నరసింహాచార్యులు.

పంట పొలములోన సౌభాగ్య లక్ష్మి
భరత జాతీయ భావ బంధురములైన
మధుర గీతిక లతిరహిం బాడుచుండ
కనిపసంగను వచ్చె, సంక్రాంతి లక్ష్మి.

తూర్పు రేఖల మసకలు దొలగువేళ
తంబురలు మీటి తియగు సాతానివారి
గాత్ర మాధురిం దేలాడు గానవటిమ
కనిపసంగను వచ్చె, సంక్రాంతి లక్ష్మి.

తెల్లవారక మున్నె వాకిళ్లముంచు
అంగనలు దీర్చి దిద్దిన రంగవల్లి
భరత శైల్పిక వైశిష్ట్య ప్రథమమీచి
కనిపసంగను వచ్చె, సంక్రాంతి లక్ష్మి.

జిలుగు పావడ నేలపై జీరులాడ
కులుకు సడకల బాలికల్ గొబ్బిఁదట్ట
కీసలయించెడి హృదయాల రసికతలను
కనిపసంగను వచ్చె, సంక్రాంతి లక్ష్మి.

సాయి పొడవున నాలుఁ దా శ్రమల కోర్చి
యిల్లు జేర్చిన ధాన్యపుం బెల్లు జూచి
మురియు కర్షకమిథునాల మురువు తీరు
కనిపసంగను వచ్చె, సంక్రాంతి లక్ష్మి.



హైదరాబాద్ బ్రాంచి: సులాన్ బజార్ సింబల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హైదరాబాద్ ఎదురుగా (దక్కన్)